# పాల కన్నీటి ధార

- వంగర లక్ష్మీకాంత్



గదా !

నరుడు ఈ ఆనందానికి అడ్డు పడ్డాడు. పాలన్నీ తనకే కావాలన్నాడు. ఇంకేం బిడ్డ నోటికి చిక్కం కట్టబడింది. బిడ్డ కెవ్వున అరచింది. తల్లి మూగగా ఏడ్చింది.

నరుడు మాత్రం పాల ధారలు పాముల పుట్టలో పోయమన్నాడు. బిందెల కొద్దీ పాలు పితికి పుట్టల్లోకి వొలికించారు. పాములు ప్రాణభయంతో బరబర పాకాయి. పాలు మాత్రం నేలలోకి ఇంకాయి.

"నేను బిడ్డ ఆకలి తీర్చటానికే పుట్టాను" అంది పాలగొంతు.

"బిడ్డ కంటే గొప్పది దైవం" చెప్పాడు నరుడు.

తెల్లటిపాలు! తియ్యటిపాలు! కమ్మటిపాలు!

బిడ్డకు కుడపటానికి బిడ్డ పుట్టక ముందే తయారవుతాయి. ఉరకలెత్తి వచ్చి పాలిండ్లను బరువెక్కిస్తాయి. ఒక్కోసారి పాల సలుపుతో అమ్మ తల్లడిల్లుతుంది కూడా. బిడ్డనోటికి అమృత ధారలు అందించి హాయిని పొందుతుంది అమ్మ.

బిడ్డ పాలు తాగి, తేపి, బోసి నోటితో ఎన్నో ఊసులు చెప్పిద్ది. అప్పుడా తల్లికి ఎక్కడ లేని ఆనందం.

ఆ తల్లి ఒక్కరికేకాదు, ఆ పాలకు కూడా సంతోషమే. పాలు బిడ్డ తాగితే పాలజన్మ ధన్యమైనట్లే

"పిల్లల ఆకలి తీర్చమనే నన్ను పకృతి తయారు చేసింది" పాలు.

"దైవాన్ని అపహాస్యం చేయకూడదు" నరుడు.

"నన్ను బిడ్డకు తాపండి" పాలు.

నరునికి ఇంకా మనసు వికసించలా. పాల మాట పెడ చెవిన పెట్టాడు.

ప్రతి ఏటా నాగుల చవితి పేర పాలజాతర మొదలయ్యింది. వేల బిందెల పాలు నేలపాలాయె.

ఉండబట్టలేక పాములన్నీ ఇలా చెప్పాయంటారు

"మేము పాలను తాగలేము. పాలవంటి ద్రవాలు మా ఊపిరితిత్తుల్లోకి పోయిన మరుక్షణమే

మరణిస్తాం.

మేము ఎలుకల్ని - కప్పల్ని, పిట్టల్ని - గుడ్లుల్ని మింగేయగలం"

పాలు ఎంత చెప్పినా నరుని మనసు కరుగలా. తెలివి మీరింది. స్వార్థం పెరిగింది. కష్టపడకుండా సంపద పెంచుకోవాలని కలలు కన్నాడు. దేవుని కృపకోసం పాలతో (నల్ల)రాతి విగ్రహాలను కడగటం మొదలెట్టాడు. దేశంలోని పాలన్నీ దేవాలయాల్లోకే చాలటం లేదు.

నరుడు అంతటితో ఆగలా. రాజకీయ నాయకులకు క్షీరాభిషేకాలు చేయటం ప్రారంభించాడు. వాళ్ల నల్లటి దేహాలు కూడా ధగధగా మెరుస్తున్నాయి.

"నాలో చాలా విటమినులున్నాయి. చాలా బలమైన పోషకాలున్నాయి. నన్ను బిడ్డకు తాగించండి' అని పాలు గోలపెట్టాయి. నరుడు వింటాడేంటి !

అదలా ఉండగా నరునికి కళ్ళకింద నల్లగా అయ్యింది. ముఖమంతా ముడతలు పడింది. వయసుతో పాటు వచ్చే ఈ మార్పుకు నరుడు తట్టుకో లేక పోయాడు.

పాలతో మర్దన మొదలయ్యింది. ఎన్ని పాలున్నా నరుని ముఖానికేడచాలతాయి !

నరుని ముఖం పాలవలె నిగనిగలాడింది. నరునికి చెప్పలేనంత సంతోషం కలిగింది.

ఉన్నట్టుండి పిడుగులాంటి వార్త నరుని చెవిన పడింది. నరుని ముడ్డి నల్లగా ఉందని చెప్పుకుంటు న్నారు. ఇంక దిగులు పట్టుకుంది. తిండి సయించడం లేదు. దిగులుతో మంచం పట్టాడు. ఎవరి సలహానో గాని పాలతో ముడ్డి కడగడం ప్రారంభించాడు. నల్లనిముడ్డి నిగనిగలాడింది. నరునికి నక్కని తొక్కినట్లయ్యింది.

పాలకు ఈ అరాచకత్వం సహించరానిదిగా ఉంది. తియ్యటి పాలని కమ్మగా తాగాలి కాని ఇదేంపని అని బాధపడింది. "నన్ను బిడ్డకు పట్టండి" అని బిగ్గరగా పాల అరుపు, "నాకు పాలు తాపండి" బిడ్డ ఏడుపు.

పాల అరుపు - బిడ్డ ఏడుపు గాలిలో కలిసి పోయింది. రోజూ పాల చుక్క లేక లక్షల మంది పిల్లలు మలమల మాడిచస్తున్నారు. బిడ్డల ఆకలిని చూచి పాల మనసు విలవిలలాడింది. మీరు చెవి పెట్టి వినండి. పాలు పితికేటప్పుడు "బర్...బర్... ఇస్...స్స్.." అంటూ వినిపించే శబ్దం పాల ఏడుపే పాలపై వచ్చే నురగలు పాలకన్నీటి పొరలే. మీరైనా తుడుస్తారా పాల కన్నీటి ధారల్ని... ★

## 2005 మానస అవార్డుకు జాతీయ స్థాయి కవితల పోటీలు

"మానస" సాహిత్య సాంస్కృతిక అకాడమి నిర్వహణలో 2005 'మానస' అవార్డుకు జాతీయ స్థాయిలో కవితల పోటీలు నిర్వహిస్తున్నట్లు అకాడమి అధ్యక్షులు CH.V.S. బ్రహ్మానందరావు తెలిపారు. కవితాంశాలపై కవులకు పూర్తిస్వేచ్ఛ వుంటుందని, సమాజస్వరూపానికి అద్దం పట్టే కవితలకు ప్రాధాన్యత వుంటుందని, కవితలు తెల్లకాగితం పై స్పష్టంగా వ్రాయాలని తెలిపారు. కవితలకు హామీ పత్రం జతచేసి కవిత 2 కాపీ లను ప్రవేశ రుసుం రు. 100/- లతో సెప్టెంబర్ 30వ తేదిలోగా పంపాలని CH.V.S. బ్రహ్మానందరావు తెలియజేసారు. పూర్తి వివరాలకు 0866-55535943ని సంప్రదించ వలసిందిగా కోరారు

## పుస్తకావిష్కరణ వేదిక

**విజయవాడలో పుస్తకావిష్కరణ అభిలషించే రచయితలకు ఆహ్వానం**

'చినుకు-శ్రీ వాగ్దేవి' సంయుక్తంగా
ప్రగతిశీలసాహిత్యగ్రంథాల
ఆవిష్కరణోత్సవానికి
సహకారాన్ని అందిస్తున్నాయని
తెలియచేస్తున్నాం.
ఉత్సాహం ఉన్న రచయితలు
చినుకు సంపాదకవర్గాన్ని
సంప్రదించండి

వివరములకు

చినుకు సాహిత్య మాసపత్రిక
27, 28. 3వ అంతస్తు, దత్తాస్ నయాబజార్,
రాజ్ యువరాజ్ థియేటర్స్ ఎదురుగా,
గాంధీనగర్, విజయవాడ-3.